



ర్తించేదంటే తన శిక్షణలోనే ఏదో లోపం ఉందని బాధపడ్డారు మేస్టారు. అది మేం ఇంటర్మీడియేటులో చేరాక మంగతాయారూ, సుబ్బలక్ష్మి, నేనూ మేస్టారి గౌరవార్థం ఇచ్చిన టీ పార్టీలో ఆయనే చూఛాయగా వ్యక్తంచేసేరు.. "చాలా సంతోషవర్రా.. నా తయారీలో కొన్ని బొమ్మలు వికృతంగా తయారైనా ఎక్కువశాతం అందంగా తయారయ్యే యంటే మరి నా కానందవే.." అంటూంటే ఆయన సంస్కారం ఎంతని చెప్పను?

మేస్టారు వేసిన పునాదిబలంతో ఇంటర్మీడియేటులో చేరింది నేనూ, మంగ తాయారూ, సుబ్బలక్ష్మియే కాదు.. చెప్పకేపీ. రఘూ, అతని గేంగ్‌లో మరో ఇద్దరూ కూడా ఉన్నారు.

కాలేజీలో జరిగే ఇండిపెండెన్స్డే, రిపబ్లిడే, కాలేజీడేలకు జరిగే ఇంగ్లీషు డిబేట్లలో నేను పాల్గొనే ధైర్యమూ, బహుమతి పొందగలిగే యోగ్యతా వచ్చే యంటే అది మేస్టారి చలవకాక మరేమౌ తుంది? పైగా ఆ మేస్టార్ని నా ఉప న్యాసాల్లోనూ, వ్యాసాల్లోనూ తల్చుకోక పోతే అది కృతఘ్నత కాక మరేమౌ తుంది!

కాని ఓరోజు—

"ఒరేయ్ గురూ...మేస్టార్ని తల్చు కుంటోదేవిట్రా. కొంపతీసి మేస్టారి, ఇదీ కథల్లాగించలేదు గదా." "లాగించే ఉంటారు గురూ. లేపోతే హైస్కూలు మేస్టర్లనీ.. ఎలిమెంటరీస్కూలు మేస్టర్లనీ ఇంకా తల్చుకోవటమేవిట్రా.." అంటూ ఇంకా ఏవేవో పొగరుగా మాట్లాడ బోయేడు రఘు నాకు విపరీతమైన ఆవేశం వచ్చేసింది. మేస్టారనేవారు..

